



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 97 | 24-06-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

## హైదరాబాద్ మెట్రో రైల్

# ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

కేంద్రమంత్రులతో సింఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలిసి భేటీ

మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజ యవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగి పోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాస ంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్న తస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేందప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.



### హర్మూజ్‌పై

## పట్టు కోసం ఇరాన్ బెట్టు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలోనూ.. హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ తరచూ ఏదో ఒక ప్రకటన చేస్తూనే ఉన్నాయి. హర్మూజ్ నిర్వహణను ఇరానే చూస్తుందని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జలసంధి.. యుద్ధానికి ముందున్న స్థితికి ఎప్పటికీ తిరిగిరాదన్నారు. మేం అమెరికన్లను ఎన్నడూ నమ్మలేదు. ఇప్పుడూ నమ్మడం లేదు. భవిష్యత్తులోనూ వారిపట్ల ఆ ధోరణితో ఉండటం సమంజసమే అని ఘాలిబఫ్ అమెరికా పట్ల ఇరాన్‌కున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

2

### పాక్, ఖతార్‌లను

## నమ్మలేం

ఉగ్రవాదానికి ఊతమిచ్చిన ఘనత వారిది

బిన్‌లాడెన్‌ను దాచిపెట్టిన చరిత్ర పాక్‌ది

జెడి వాన్స్ వ్యాఖ్యలపై ఇద్దరు సెనేటర్ల విమర్శలు

పాకిస్థాన్‌పై ప్రేమను వ్యక్తం చేస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు చెందిన ఇద్దరు సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ దేశ ఉగ్రచరిత్ర గురించి ప్రస్తావిస్తూ, బిన్ లాడెన్‌ను దాచిన ఘనత పాక్‌దని అన్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, ఖతార్ దేశాలపై అమెరికాకు చెందిన ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు రిక్ స్కాట్, టిమ్ షీహీ ఘాటుగా స్పందించారు.

2

### నీట్‌తో విద్యార్థుల్లో

## గందరగోళం

హిందీ మనకు అవసరం లేదు

తమిళం, ఇంగ్లీష్ సరిపోతుంది

కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం

ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన

ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా

ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం

కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం

అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు.



2

### ఇందిరమ్మ రాజ్యమంటూ పేదల

# ఇళ్ల కూల్చివేత

పేదల ఇళ్లను లాక్కుంటున్న రెవెన్యూ మంత్రి

ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారు...వారికి ఇళ్లేవి

ఖమ్మం పర్యటనలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాక్కుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు.



2



### ఫిలిప్పీన్స్‌లో

## కాల్పుల కలకలం

స్కూల్లో కాల్పులకు తెగించిన సాయుధులు

ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి

2



## మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్టు

రైతు ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

యూరియా యాప్‌ను ఎత్తేయాలన్న వేముల

సకాలంలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్

2

## అమెరికా పౌరసత్వం మరింత ఖరీదు

ఫైలింగ్ ఫీజులను 75శాతం పెంచే యోచన

**వాషింగ్టన్,**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇమిగ్రేషన్ రూల్స్‌ను కఠినతరం చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆయన కార్యవర్గం చేసిన ప్రతిపాదనలతో అమెరికా పౌరసత్వం మరింత ఖరీదుగా మారనుంది. పౌరసత్వ దరఖాస్తుల ఫైలింగ్ ఫీజులను 75 శాతం మేర పెంచాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ ప్రతిపాదించింది. సక్రమ మార్గంలో వచ్చిన వలసదారులు పౌరసత్వానికి దరఖాస్తు చేసుకుంటే.. ప్రాసెసింగ్, వెట్టింగ్ ఖర్చులు భరించాల్సిరావడంతో పాటు ఇప్పటివరకు ఉన్న పలు మినహాయింపులను కూడా కోల్పోనున్నారు.

### పాఠశాలలు, అంగన్‌వాడీలకు

## నిరంతర నీటి సరఫరా



పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు.

వార్త 2లో

# హర్మూజ్‌పై పట్టుకోసం ఇరాన్ బెట్టు

## అమెరికన్లను ఎప్పుడూ నమ్మబోమన్న ఇరాన్

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలోనూ.. హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ తరచూ ఏదో ఒక ప్రకటన చేస్తూనే ఉన్నాయి. హర్మూజ్ నిర్వహణను ఇరానే చూస్తుందని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జలసంధి.. యుద్ధానికి ముందున్న స్థితికి ఎప్పటికీ తిరిగిరాదన్నారు. మేం అమెరికన్లను ఎన్నడూ నమ్మలేదు. ఇప్పుడూ నమ్మడం లేదు. భవిష్యత్తులోనూ వారిపట్ల ఆ ధోరణితో ఉండటం సమంజసమే అని ఘాలిబఫ్ అమెరికా పట్ల ఇరాన్‌కున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్విట్జర్లాండ్‌లో ఇప్పటికే రెండు దేశాల మధ్య చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఫ్రీజ్ చేసిన 12 బిలియన్ డాలర్ల ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి తుది ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. కాగా.. తమ నుంచి సోయా, మొక్కజొన్న, గోధుమలు కొనేందుకు ఇరాన్ అంగీకరిస్తే.. ఫ్రీజ్ చేసిన ఆ దేశ ఆస్తులను విడుదల చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్మూజ్‌పై భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ పూర్తిగా తెరిచే ఉందని ప్రకటించారు. ఈ జలసంధికి మరోవైపున ఉన్న ఒమన్ దేశం తాజా పరిణామాలపై స్పందించింది. అంతర్జాతీయ చట్టాలకు, టోల్ రహిత ప్రయాణానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. ఇరాన్–అమెరికా మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయని పేర్కొంది.

# పాక్, ఖతార్‌లను నమ్మలేం

## ఉగ్రవాదానికి ఊతమిచ్చిన ఘనత వారిది

## బిన్‌లాడెన్‌ను దాచిపెట్టిన చరిత్ర పాక్‌ది

## జెడి వాన్స్ వ్యాఖ్యలపై ఇద్దరు సెనేటర్ల విమర్శలు

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

పాకిస్థాన్‌పై ప్రేమను వ్యక్తం చేస్తూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై అమెరికాకు చెందిన ఇద్దరు సెనేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ దేశ ఉగ్రచరిత్ర గురించి ప్రస్తావిస్తూ, బిన్ లాడెన్‌ను దాచిన ఘనత పాక్‌దని అన్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, ఖతార్ దేశాలపై అమెరికాకు చెందిన ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు రిక్ స్కాట్, టిమ్ షీహీ ఘాటుగా స్పందించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన చరిత్ర ఆ దేశాలకు ఉందంటూ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాగా, అమెరికా– ఇరాన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన సాంకేతిక వివరాలపై స్విట్జర్లాండ్‌లో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి పాకిస్థాన్, ఖతార్ నాయకులతో వాన్స్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మేము పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నాం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. అయితే, ఈ చర్చల్లో పాకిస్థాన్, ఖతార్‌లను నిష్పక్షపాత మధ్యవర్తులుగా చూడకూడదని సెనేటర్ రిక్ స్కాట్ తేల్చి చెప్పారు. మధ్యప్రాచ్యంలో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలే వాషింగ్టన్‌కు నిజమైన మిత్రదేశాలని పేర్కొన్నారు. ఆ దేశాలనూ అమెరికా చర్చల్లో చేర్చుకోవాలని స్కాట్ సూచించారు. 'మన నిజమైన స్నేహితులు ఎవరో ఇప్పటికే అందరికీ స్పష్టంగా తెలిసి ఉండాలి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన సుదీర్ఘ చరిత్ర ఖతార్, పాకిస్థాన్‌లకు ఉంది. ప్రస్తుతం వారు అర్థవంతమైన శాంతిని సాధించడం కంటే ఇరాన్ దశాబ్దాల నాటి ఉగ్రవాద ప్రచారాన్ని ప్రోత్సహించడానికే మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. అందరికీ ప్రయోజనం చేకూర్చే ఆచరణీయమైన ఒప్పందానికి ఇంకా ఆస్కారం ఉంది' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మోంటానా సెనేటర్ టిమ్ షీహీ కూడా పాకిస్థాన్‌ను విమర్శించారు. 'పాకిస్థాన్ ఒక దశాబ్దం పాటు బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చిందనే విషయాన్ని మనం మరిచిపోకూడదు. పాకిస్థానీలు ఐఎస్ఐ ద్వారా మాపై పోరాడే వారికి నిధులు సమకూర్చారు. ముఖ్యంగా అయతుల్లాకు నిధులు అందించారు. ఖతార్ కూడా దశాబ్దాలుగా ఉగ్రవాద సంస్థలకు మనీలాండరింగ్ ద్వారా డబ్బును అందిస్తోంది. ఇరాన్, అమెరికా– ఇజ్రాయెల్ శాంతి ఒప్పందంలో పాకిస్థాన్, ఖతార్‌లు పాల్గొంటే.. ఆ చర్చల్లో యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలనూ చేర్చుకోవాలి. మధ్యప్రాచ్యంలో ఆ మూడు దేశాలే అమెరికాకు నిజమైన మిత్రదేశాలు' అని పేర్కొన్నారు. కాగా, వీరి వ్యాఖ్యలు ఇప్పటికే ఉన్న వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది.

# ఫిలిప్పీన్స్‌లో కాల్పుల కలకలం

## స్కూల్లో కాల్పులకు తెగిచిన సాయుధులు

## ముగ్గురు విద్యార్థులు అక్కడిక్కడే మృతి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఫిలిప్పీన్స్‌లో దారుణం జరిగింది. టాక్లోబన్‌లోని శాన్ హోసే నేషనల్ హైస్కూల్‌లో కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఇద్దరు సాయుధులు అక్రమంగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశించి విద్యార్థులపై విచక్షణా రహితంగా తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురికి తీవ్రమైన బబుల్లెట్ గాయాలు అయ్యాయి. ఫిలిప్పీన్స్‌లో కొద్దికాలంగా అక్రమ ఆయుధాల చలామణి పెరిగిపోయింది. దీంతో ఇటీవల తుపాకీ సంబంధిత నేరాలు సర్వసాధారణం అయిపోయాయి. అయితే, పాఠశాలల్లో కాల్పులకు తెగబడటం చాలా అరుదైన ఘటనని స్థానిక మీడియా, అధికారులు చెబుతున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 1,500మంది విద్యార్థులు ఉండగా.. కాల్పుల ఘటనతో పాఠశాల సిబ్బంది సహా వారంతా బయటకు పరుగులు తీశారు. పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సమాచారంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి దాడికి ఉపయోగించిన తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అయితే, నిందితుల్లో ఒకరిని అదే పాఠశాలకు చెందిన విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. మరోవైపు దాడిలో గాయపడిన ఐదుగురిని సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ మేరకు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతమంతా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్పులకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటూ పేదల ఇళ్ల కూల్చివేత

## పేదల ఇళ్లను లాక్కుంటున్న రెవెన్యూ మంత్రి

## ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారు...వారికి ఇళ్లేవి

## ఖమ్మం పర్యటనలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**ఖమ్మం**

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాక్కుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు. ఖమ్మంలో పేదల ఇళ్లు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పి హైడ్రా పెట్టారని ఎద్దేవా చేశారు. ఆయనకు కళ్లు నెత్తికెక్కాయని.. అహంకారాన్ని ప్రదర్శించే వాళ్లే హిట్లర్‌ని ఆదర్శంగా తీసుకుంటారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్ పాలన అయిపోయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని దుస్థితి ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

## హిందీ మనకు అసవరం లేదు

## తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది

## కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం

## ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన

## ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా

## ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం

## కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం

## అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

**చెన్నై, అక్షరకలం ప్రతినిధి**

తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరంలేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే)



అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొ న్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు. మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్లను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు. తమిళనాడులో ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉన్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. హిందీ భాషను రుద్దేందుకు కేంద్రం చేస్తోన్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రసంగంలో భాగంగా ఎన్నికల ప్రచార సమయంలో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనను విజయ్ ప్రస్తావించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఆ విషాద ఘటన నన్ను ఎంత వేదనకు గురిచేసిందో మాటల్లో చెప్పలేను. ఆ బాధ నన్ను ఎన్నటికీ వదలదు. ఆ ఘటన విషయం లోనూ మాపైనే నిందలేశారు. ఇది అత్యంత దారుణం. రాజకీయాలు ఇంత క్రూరంగా ఉంటాయా అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాల గురించి స్పందిస్తూ డీఎంకేపై విజయ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఉద్దేశిస్తూ కేవలం ఒక కుటుంబానికే ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలందిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానమని విజయ్ పేర్కొన్నారు.

# మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్టు

## రైతు ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

## యూరియా యాప్‌ను ఎత్తేయాలన్న వేముల

## సకాలంలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు నిర్బంధించారు. యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా తాడ్వాయి మండలంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి జాజాల సురేందర్ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులు ధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ధర్నాలో పాల్గొనేందుకు వేముల ప్రశాంత్ రెడ్డి బయల్దేరగా.. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయన్ను పోలీసులు ఇంటి వద్దే నిలువరించారు. రైతులు యూరియా యాప్ వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో యూరియా దొరకడం లేదనే బాధతో నిరసన కార్యక్రమం చేపట్టారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. రైతుల పిలుపు మేరకు, ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సురేందర్ నాయకత్వంలో తామంతా అక్కడికి బయల్దేరాలని నిర్ణయించుకున్నామని, అయితే తనను హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గమని ఎమ్మెల్యే వేముల మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటువంటి నియంతృత్వ పాలనతో సాధించేదేమీ ఉండదని ఎమ్మెల్యే వేముల హితవు పలికారు. 'మమ్మల్ని అరెస్ట్ చేసి మా గొంతు నొక్కే బదులు, అక్కడ రైతులకు ఇబ్బందిగా మారిన యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అన్–సీజన్‌లోనే దేశంలో ఎక్కడ యూరియా దొరికినా కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ ఉంచేవారు. రైతులు ఆటో వానికి పైసలు ఇచ్చి పంపిస్తే, నేరుగా పొలాల వద్దకే యూరియా సంచులు వచ్చే పరిస్థితి ఉండేదని , అందుకే రైతన్నలకు ఎలాంటి కొరత లేకుండా యూరియా దొరికిందని గుర్తుచేశారు. ఆ తెలివి ప్రస్తుత ముఖ్యమంత్రికి లేదన్నారు. రైతులకు సరిపడా యూరియాను విరివిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి అంతా హైదరాబాద్‌లో భూములు ఎక్కడున్నాయి. వాటిని ఏం చేయాలనే దానిపైనే ఉంది తప్ప, రైతుల బాధలపై లేదని ఎమ్మెల్యే వేముల విమర్శించారు. నిన్న మొన్నటి దాకా వడ్ల కొనుగోలు కోసం రైతులను ఏడు చెరువుల నీళ్లు తాగించారని, ఇప్పుడు యూరియా కోసం ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నిరసన తెలుపుతామంటే, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో దాదాపు 300 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను పొద్దున నుంచి అరెస్ట్ చేసి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ సురేందర్ , తాడ్వాయి మండల కేంద్రంలో డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్ రెడ్డిలను అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, రోడ్ల మీదికి వస్తున్న రైతులను సైతం వదలకుండా అరెస్ట్ చేస్తున్నారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో బాన్సువాడలో కూడా బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారన్నారు. ప్రజా పాలన తెస్తామన్న రేవంత్ రెడ్డి ఇవాళ నియంతృత్వ పాలన సాగిస్తున్నారు. అరెస్టులతో మా గొంతు నొక్కే బదులు యూరియా యాప్ రద్దు చేసి సరిపడా యూరియా రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డిది ప్రజా పాలనా లేక నియంత పాలనా అనేది తెలంగాణ సమాజం, ప్రజా సంఘాలు ఆలోచించాలి. ఎక్కడో కామారెడ్డి జిల్లాలో నిరసన ఉంటే హైదరాబాద్‌లో మమ్మల్ని అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం ఎంత నియంతృత్వంగా పనిచేస్తుందో చెప్తోంది. మమ్మల్ని అరెస్ట్ చేసినా రైతుల్లో వచ్చే తిరుగుబాటును మాత్రం ఆపలేరు. రైతులు తప్పకుండా బుద్ధి చెప్తారు'అని ఎమ్మెల్యే వేములహెచ్చరించారు. ఢిల్లీకి 72 సార్లు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెట్రో రైలు పైన సమావేశాలు పెట్టడానికి సమయం ఉంటుంది కానీ, కేంద్ర ప్రభుత్వాన్ని యూరియా గురించి అడిగే శ్రద్ధ లేదన్నారు. రేవంత్ రెడ్డికి రైతులంటే చాలా చులకన భావం ఉందని విమర్శించారు. అటు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కూడా రాష్ట్రానికి రావాల్సిన యూరియాను ఒకేసారి ఇవ్వకుండా కోతలు విధిస్తోందని, ఇటు రేవంత్ రెడ్డికి కేంద్రం నుండి తెచ్చుకునే తెలివి లేదని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలుగా తాము రైతుల బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే వినే ఓపిక లేకపోగా, రివర్స్‌లో అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అటు నరేంద్ర మోదీ, ఇటు రేవంత్ రెడ్డి.. ఈ రెండు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా విషయంలో, వడ్ల కొనుగోలు విషయంలో తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నాయని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

## స్వచ్ఛ భారత్ మిషలన్ లక్ష్యాలపై కీలక సూచనలు

## అధికారలుతో అభివృద్ధి, సంక్షేమాలపై మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

## ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !

**ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది.**

జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర




పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# మైనర్ బాలిక పై లైంగిక దాడి, హత్యాయత్నం చేసిన గౌస్ ను ఉరి తీయాలి. బాధిత కుటుంబాని కి కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి కోరుతూ రజక సంఘాలు, బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

అక్షర కలం/ ఖమ్మం నగరం:

ఖమ్మం. మైనర్ బాలిక పై లైంగిక దాడి, హత్యాయత్నం చేసిన గౌస్ పాషా ను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి ఉరి తీయాలనీ కోరుతూ, బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. ప్రభుత్వ పథకాలు అందజేయాలనీ కోరుతూ రజక సంఘాలు, బహుజన సంఘాల ఆధ్వర్యంలో బురహాన్ పురం జెండాల సెంటర్ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ జక్కుల లక్ష్మయ్య, మాజీ కార్పొరేటర్లు బుడిగం శ్రీనివాసరావు, బుర్రి వెంకట్, నాయకులు ఆకుల గాంధీ, బహుజన సంఘాల జిల్లా నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బోడా వీరన్న, మాజీ కౌన్సిలర్ పువ్వాడ పార్థసారధి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నాగేందర్, ఉద్యమ కారుల సంఘం నాయకులు డాక్టర్ కె వి. కృష్ణారావు, లింగనబోయిన సతీష్,




రేగళ్ల సీతారాములు, గుండ్లపల్లి శేషు,మిట్టపల్లి శంకర్, సట్ల వెంకటేశ్వర్లు, సుంకేషుల వెంకటేశ్వర్లు గోరంట్ల రవి, బానోత్ భద్రు నాయక్, జక్కుల వెంకటరమణ, రేగళ్ల కొండలు, బాసాటి హనుమంతరావు, రేగముడి రామకృష్ణ, కంద్రాతి వెంకన్న, దాసరి మధు లు మాట్లాడుతూ గౌస్ ను వెంకనే ఉరి తీయాలనీ, బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసారు. ఈ ర్యాలీ లో గౌస్ పాషా కి ఉరిశిక్ష విధించాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని, కార్పొరేట్ వైద్యం అందించాలని ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాయకులు మన్నే వెంకటరమణ, 50వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరెడ్డి రమేష్, పేరెల్లి విజయ్ కుమార్, గొట్టేపర్తి శ్రీనివాస్,మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, రజక సంఘం నాయకులు రేగళ్ల కొండలు, తెనాలి వీరబాబు,గోలి రామారావు, గోనేల శివ, బోనగిరి ఉపేందర్, పగిల్ల బుచ్చిబాబు,గోనెల రవిశంకర్, పిల్లుట్ల కృష్ణ, జక్కుల శ్రీనివాస్, కొలిపాక వెంకట్,వట్టేకోటి అప్పారావు, వట్టేకోటి వెంకన్న, జక్కుల పద్మ, జక్కుల మౌనిక, మాధురి, శిరీష, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతు సంఘాల నాయకులు.

అక్షర కలం/పినపాక.

రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని, రైతులకు ఇప్పటివరకు ఎలాంటి విత్తనాలు అందించలేదని, వెంటనే విత్తనాలు అందించాలని, రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సరెడ్డి పుల్లారెడ్డి కోరారు. గురువారం సిపిఐ మణుగూరు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రైతు సమస్యలపై ఆయన మాట్లాడుతూపెంచినటువంటి ఎరువుల రేట్లు వెంటనే తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు



పెరగడం వలన ప్రభుత్వం ఎరువులు విత్తనాల రేట్లు పెంచిందని అన్నారు .వెంటనే పెంచిన రైతులు విత్తనాలు ఎరువుల ధరలు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంట రుణ పథకాన్ని పకడ్బ్యాంధిగా అమలు చేయాలని అలాగే రైతు పండించినటువంటి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రెండు లక్షలు పంట రుణాలను మాఫీ చేసి, రైతులకు కొత్త రుణాలు అందించాలని, మార్కెట్లలో నకిలీ విత్తనాలు అమ్ముతున్న పురుగు మందు ప్రైవేటు వ్యాపారస్తులపై ప్రభుత్వం పీడియాక్ట్ పెట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని, తదితర డిమాండ్స్ పై కేంద్ర, రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సర్రెడ్డి పుల్లారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మణుగూరు మండల రెవెన్యూ తాహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ మాధవి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య ,ఎడారి రమేష్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి,సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు,,పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్ కోడిమల్ల సుజాత,యాకూబ్, లింగస్వామి శ్రీకాకుళం వీరమల్లు తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేశారు.

## పీ ఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీ కేంద్రాల లో అమలు చేయాలి ---- కల్లేపల్లి మరియా,అబ్దుల్ నబీ

అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటియు) దశలవారీ పోరాటం లో భాగంగా ఇల్లందు పట్టణంలోని లోని కొత్త బస్టాండ్ వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పీఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లేపల్లి మరియా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ మాట్లాడుతూ పీ ఎం శ్రీ నిధులు ఐసీడిఎస్ లో ఖర్చుపెట్టి అంగన్వాడీ కేంద్రాల ను బలోపేతం చేయాలని వారు కోరారు. ఐసిడిఎస్ కి కోతపెట్టిన బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం పీ ఎం శ్రీ పథకానికి మళ్లించిందని,అదే డబ్బును అంగన్వాడి లకు కేటాయించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు బొమ్మలు ఆటవస్తువులు సమకూర్చాలని,అంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు పెంచాలని, విద్యుత్, ఫ్యాన్లు,కుర్చీలు ఏర్పాటు చేయాలని,ప్రస్తుతమున్న టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చి ఇప్పటి కంటే మెరుగుగా పూర్వ ప్రాథమిక విద్య ను (ఎల్ కేజీ–యు కేజీ) అందించే విధంగా అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ఐసీడీఎస్ ను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా, ఆలేటి సంధ్య,సుభద్ర,పద్మ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడిలో కూతురిని చేర్పించి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు చీమల సురేందర్.

అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదర్శంగా నిలిచారు. ఇల్లందు మండలంలోని ఎంపీపీ ఎస్



సుదిమళ్ళ పాఠశాల ఉపాధ్యాయుడు చీమల సురేందర్ తన కుమార్తె హర్షిని అమూల్యను స్థానిక జడ్పీహెచ్ఎస్ సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. ?వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ప్రభుత్వ విద్యపై నమ్మకంతో సురేందర్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. జడ్.పి.హెచ్.ఎస్ సుభాష్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి మాచర్ల ఉమా శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో సబ్జెక్టు నిపుణులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాణిస్తోందని, తమ పాఠశాలపై నమ్మకంతో తన కుమార్తె ను జడ్పీహెచ్ఎస్ సుభాష్ నగర్ పాఠశాలలో సుదిమళ్ళ పాఠశాల ఉపాధ్యాయుడు చేర్పించడం తనకెంతో ఆనందాన్ని కలుగజేసిందని, ఈ సందర్భంగా ఎంఈఓ ఉమా శంకర్ సుదిమళ్ళ ఉపాధ్యాయుడు సురేందర్ కు అభినందనలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తల్లిదండ్రులంతా ప్రైవేట్ పాఠశాలల వ్యామోహం వీడి ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విబి జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలి

**–మోడీది పేదల వ్యతిరేక ప్రభుత్వం**

**–సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**–వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అజీవిక మిషన్ (విబిజి రాంజీ) పథకం గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బతీసేవిధంగా రూపొందించారని ఈ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సవరించి నూతనంగా పలు నిబంధనలను చేర్చారని ఈ నిబంధనలతో ఉపాధి కరువవుతుందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం భారతీయ కేత్ మద్దూర్ యూనియన్ పిలుపు –మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని దాని స్థానంలో తిరిగి –మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, పని దినాలను పెంచాలని, దినసరి కూలీ రూ.700 గిట్టుబాటు అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. "ఆందోళనకారులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వమని పేదలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయకపోగా ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తుందన్నారు. దశాబ్దాల కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా –వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడంతో పాటు ఉపాధిని దెబ్బ తీయడం, గ్రామీణ పేదలను ఇబ్బంది పెట్టే రీతిగా నిబంధనలు రూపొందించి నూతన పథకాన్ని జూలై ఒకటి నుంచి అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని తక్షణం రద్దు చేయాలని, గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథాతదంగా అమలు చేయాలన్నారు. గతంలో కేంద్రం 90 శాతం భరిస్తే రాష్ట్రాలు పది శాతం భరించేవని ఇప్పుడు రాష్ట్రాల వాటా 40 శాతానికి పెంచి కేంద్రం భారాన్ని రాష్ట్రాలపై మోపుతుందని ఆరోపించారు. డీజిల్, గ్యాస్, పెట్రో ధరలను పెంచడం ద్వారా నిత్యావసర వస్తువుల –ధరలు పెరిగి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సైతం వైఫల్యం చెందిందని, కొత్త పింఛన్లు జూన్ రెండు నుంచి ఇస్తామని చెప్పిన ఇంత వరకు ఆ ఊసు లేదని సురేష్ తెలిపారు. నెలకు రూ.2,500 మహిళలకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పింఛన్ల పెంపు జరగలేదని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల –బీమా సరైన రీతిలో అమలు కాలేదని సురేష్ తెలిపారు. పేదల గుడిసెల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా –వ్యవహరిస్తుందని దశాబ్దాల పాటు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటున్న వారి పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ అమానుష చర్యలకు పాల్పడుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ కోసం – పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా




అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్ధినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, –ఆదినారాయణ, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, యంగళ ఆనందరావు, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, –పగిళ్ల వీరభద్రం, సత్యనారయణ, వీరబాబు, సుధాకర్, గోపాలరావు, మహేష్, ఈశ్వరమ్మ, రంజాన్బీ పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్కు అందజేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





## 2027 వన్డే ప్రపంచకప్‌లో ఇషాన్ ఖాయం: గవాస్కర్

అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 125 పరుగులతో చెలరేగిన వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ప్రస్తుత ఫామ్ చూస్తుంటే వన్డే ప్రపంచకప్ 2027 కోసం ఇషాన్‌కు అప్పుడే దక్షిణాఫ్రికా వీసా దొరికినట్లు అనిపిస్తోందని, అతడిని జట్టు నుంచి తప్పించడం అసాధ్యమని గవాస్కర్ జోస్యం చెప్పారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ సైతం ఇషాన్ బ్యాటింగ్ శైలిని కొనియాడాడు. టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ .. ఇటీవల దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్ 2025లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా తరఫున కమ్‌బ్యాక్ ఇచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. ప్రస్తుతం భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిపోయాడు. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా పరుగుల వరద పారిస్తున్నాడు. తాజాగా అఫ్ఘానిస్థాన్‌తో రెండో వన్డేలో మెరుపు శతకంతో సత్తాచాటాడు. దీంతో జట్టు నుంచి అతడిని తప్పించలేని పరిస్థితి తీసుకొచ్చాడు. ఈ నేపథ్యంలో ఇదే విషయంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాట్లాడారు. ఇషాన్ కిషన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు.

## ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో మార్పు!?

తీవ్రమైన ఎండలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్ 2027 షెడ్యూల్‌లో కీలక మార్పులు చేయాలని బీసీసీఐ భావిస్తోంది. టోర్నీని రెండు వారాలు ముందే, అంటే మార్చి 10 నుంచి మే 15 మధ్య నిర్వహించేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అయితే ఐపీఎల్ మ్యాచ్‌ల సంఖ్యను 74 నుంచి 94కు పెంచే ఆలోచన ప్రస్తుతానికి లేదని, అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్‌ల వల్ల రెండు నెలల విండోను విస్తరించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) షెడ్యూల్‌లో కీలక మార్పు చేయాలని భావిస్తోంది. 2027 సీజన్ నుంచి టోర్నమెంట్‌ను కాస్త ముందుగానే ప్రారంభించాలని యోచిస్తోంది. ఎండలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల వల్ల ఆటగాళ్లు, అభిమానులు ఇబ్బంది పడటంతో పాటు.. మ్యాచ్ నిర్వహణ కూడా కష్టంగా మారుతోందని బీసీసీఐ భావిస్తోందట. అందుకే కాస్త ముందుగానే సీజన్ ప్రారంభించాలని యోచిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా అయితే మార్చి చివరి నుంచి మే చివరి వరకు ఉండే ఐపీఎల్ షెడ్యూల్ ఉంటుంది. ఐపీఎల్ 2026 షెడ్యూల్ సైతం.. మార్చి 28న మొదలై, మే 31 వరకు కొనసాగింది. దానిని ఇకపై మార్చి 10 నుంచి మే 15 మధ్యకు మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు సాగితే 2027 ఐపీఎల్ సీజన్.. మార్చి రెండో వారంలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది.దేశంలోని అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాకకు ముందు కురిసే వర్షాల కారణంగా ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌లు ప్రభావితం అవుతున్నాయని దేవజిత్ సైకియా పేర్కొన్నారు. "ఈ సంవత్సరం ఐపీఎల్ మార్చి 28న మొదలై మే 31 నాటికి ముగిసింది.





## కెనడా 6-0తో ఖతార్‌పై విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో కెనడా దుమ్ముదులిపింది. గ్రూప్-బిలో భాగంగా సొంత గడ్డపై జరిగిన వన్-సైడెడ్ మ్యాచ్‌లో కెనడా జట్టు 6-0 గోల్స్ తేడాతో ఖతార్‌ను చిత్తు చేసింది. ఫిఫా ప్రపంచకప్ సుదీర్ఘ చరిత్రలోనే కెనడా జట్టుకు ఇదే మొట్టమొదటి విజయం కావడం విశేషం. ప్రపంచకప్ మ్యాచ్‌లో ఒక ఆతిథ్య దేశం ఆరు గోల్స్ చేయడం 1978 తర్వాత ఇదే తొలిసారి. ఆ ఏడాది అర్జెంటీనా జట్టు పెరూపై 6-0తో గెలవగా, ఇన్నేళ్ల తర్వాత కెనడా ఆ రికార్డును సమం చేసింది.కెనడా స్టార్ స్ట్రైకర్ జొనాథన్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. కెనడా తరఫున ప్రపంచకప్‌లో మొదటి హ్యాట్రిక్ సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. యూరప్, దక్షిణ అమెరికాయేతర దేశాల తరఫున ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో ఆటగాడిగా డేవిడ్ నిలిచాడు ఇంతకుముందు 1930లో అమెరికాకు చెందిన బెర్ట్ పటేనాడ్ ఈ ఘనత సాధించారు. మ్యాచ్ ఆరంభం నుంచే కెనడా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 16వ నిమిషంలోనే కైల్ లారిన్ గోల్ ఖాతా తెరిచి కెనడాకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత జొనాథన్ డేవిడ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. కెనడా ఆటగాళ్ల దూకుడుకు తోడు ఖతార్ ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యం ఆ జట్టును మరింత దెబ్బతీసింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



## ధనుష్ తాజా చిత్రం ఓం

తమిళ స్టార్ నటుడు ధనుష్ 55వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. డి 55గా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి 'ఓం అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, మేకర్స్ అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దట్టమైన అడవులు, కొండల నడుమ సాగే ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా ఈ గ్లింప్స్ కట్ చేశారు. అమాయక గిరిజనులను సాయుధ బలగాలు చుట్టుముట్టగా, భయంతో ఉన్న వారంతా ఒక్కసారిగా 'అణ్ణా మలైయార్‌కు!' అని నినదించే సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఆ వెంటనే వర్షం, పొగమంచు మధ్య చేతిలో తుపాకితో ధనుష్ వయలెంట్ అవతారంలో ఎంట్రీ ఇస్తాడు. తుపాకులు పట్టుకున్న బలగాలతో ఒంటిచేత్తో తలపడే యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. ఈ చిత్రాన్ని మేకర్స్ మల్టీ-పార్ట్ సిరీస్‌గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో 'ఓం'పై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి, యంగ్ సెన్సేషన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఫస్ట్ స్ట్రయిక్‌లో కేవలం ధనుష్ యాక్షన్ పోర్షన్ మాత్రమే చూపించి, మమ్ముట్టి, సాయి పల్లవి లుక్స్‌ను సస్పెన్స్‌గా ఉంచారు. సాయి పల్లవి ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని టాక్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. వండర్‌బార్ ఫిలింస్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## తెలంగాణ ఫోక్ సింగర్ నాగదుర్గకు హీరోయిన్ ఛాన్స్

'కాపోల్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన 'సుకుమార్ రైటింగ్స్' మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన 'బన్నీ వాస్ ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది.తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం.




## బాలకృష్ణ- కొరటాల కాంబో

బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పోలీసుల పేరుతో దళారుల దందాకు 'చెక్'

## బాధితుడికి రూ. 1 లక్ష తిరిగి ఇప్పించిన న్యాయస్థానం

### పేదోడికి అండగా నిలిచిన పోలీస్ వ్యవస్థ, కోర్టు చొరవపై సర్వత్రా హర్షం

అక్షరకలం దేవరకొండ

గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, సమస్యలు తీరుస్తామంటూ పోలీసుల పేరుతో దళారులు సాగిస్తున్న అక్రమ వసూళ్లకు దేవరకొండ పోలీసులు, న్యాయస్థానం గట్టి బ్రేక్ వేశాయి. వివాదాల పరిష్కారం పేరిట ఓ బాధితుడి నుంచి కాజేసిన రూ.1 లక్షను కోర్టు జోక్యంతో తిరిగి బాధితుడికి అప్పగించి, చట్టం ముందు దళారీల ఆటలు సాగవని నిరూపించారు.

**--నమ్మించి ముంచిన కిలాడీలు..**

నల్గొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన జూలూరు నగేష్ అనే వ్యక్తికి గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు నడుస్తున్నాయి. ఈ విషయాన్ని గమనించిన గ్రామానికి చెందిన కొందరు దళారులు రంగంలోకి దిగారు. "నీ సమస్యను మేం సర్దుబాటు చేస్తాం.. కాకపోతే పోలీస్ అధికారులకు, కేసుల సద్దుమణిగేందుకు ఖర్చులవుతాయి" అంటూ నగేష్‌ను నమ్మబలికారు. వారి మాటలు నమ్మిన సదరు బాధితుడు విడతల వారీగా రూ.1 లక్ష మొత్తాన్ని దళారుల చేతిలో పెట్టాడు.

**---ఆలస్యంగా వెలుగులోకి..**




డబ్బులు ఇచ్చి ఎంతకాలం గడిచినా సమస్య పరిష్కారం కాకపోగా, తనను మోసం చేశారనే విషయాన్ని బాధితుడు నగేష్ ఆలస్యంగా గుర్తించాడు. నేరుగా దేవరకొండ పోలీసులను ఆశ్రయించి, తనకు జరిగిన అన్యాయాన్ని వివరించాడు. బాధితుడి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన పోలీస్ అధికారులు లోతుగా విచారణ చేపట్టారు. దర్యాప్తులో దళారులు పోలీసుల పేరు చెప్పి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలతో సహా నిజాలు వెలుగులోకి వచ్చాయి.

**కోర్టు హాల్లోనే అందిన న్యాయం..**

ఈ వ్యవహారం దేవరకొండ న్యాయస్థానం దృష్టికి వెళ్లడంతో కోర్టు తీవ్రంగా పరిగణించింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి, బాధితుడి నుంచి అక్రమంగా వసూలు చేసిన రూ. 1 లక్షను తిరిగి ఇచ్చేయాలని ఆదేశించారు. దీంతో మంగళవారం దేవరకొండ కోర్టు ప్రాంగణంలో బాధితుడు జూలూరు నగేష్‌కు ఆ నగదును అధికారులు అధికారికంగా అందజేశారు.

**-దళారులను నమ్మొద్దు...**

ఈ ఘటనపై దేవరకొండ పోలీసులు స్పందిస్తూ.. గ్రామాల్లో భూ తగాదాలు, కుటుంబ వివాదాలు, వ్యక్తిగత సమస్యలను పరిష్కరిస్తామంటూ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అస్సలు నమ్మవద్దని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను ఆశ్రయించవద్దు. సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలి. చట్టం ముందు ఎవరూ చట్టవిరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవు. మధ్యవర్తుల మోసానికి గురై ఆందోళనలో ఉన్న తమకు, పోలీసులు మరియు న్యాయస్థానం అండగా నిలిచి రూపాయి పోకుండా తిరిగి ఇప్పించడం పట్ల బాధితుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనతో పోలీసుల పేరు వాడుకుని బతికే దళారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుండగా.. సామాన్య ప్రజల్లో చట్టంపై నమ్మకం మరింత రెట్టింపయింది.

# స్కూల్ ఆధార్ కేంద్రాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి -ధర్మసమాజ్ పార్టీ



అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు రవికుమార్, జగన్‌లు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో స్కూల్‌లలో నిర్వహించాల్సిన ఆధార్ సేవా కేంద్రాలను నిబంధనలకు విరుద్ధంగా బయట ప్రైవేట్ షాపుల్లో నిర్వహిస్తూ, ఉచితంగా అందించాల్సిన సేవలకు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో ఈ వ్యవహారం విచ్చలవిడి వ్యాపారంగా మారిందని పేర్కొన్నారు. అలాగే విద్యాశాఖకు చెందిన కొందరు అధికారులు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ధర్మసమాజ్ పార్టీ తరఫున ప్రజల ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# రాఘవాపురంలో మహిళలకు టైలరింగ్ సర్టిఫికెట్ల ప్రదానం



అక్షరకలం బిబినగర్

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో మహిళలకు నిర్వహించిన ఉచిత టైలరింగ్, కుట్టు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చిర్యాలలోని గీతాంజలి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఈ శిక్షణను నిర్వహించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న గ్రామ మహిళలకు తాజాగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సర్టిఫికెట్ల ప్రదాన మహోత్సవంలో గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచ్ సిలువేరు కవిత మహేష్, గ్రామ కార్యదర్శి కవిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి గౌడ్, బుయ్య పాండు గౌడ్, బండారి అశ్విని రాఘవేందర్ గౌడ్, గుంటిమిది విజయలక్ష్మి రవీందర్, గీతాంజలి కళాశాల ఛైర్మన్ రవీందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గిరీష్ కుమార్, కళాశాల ప్రతినిధులు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, శిక్షణ పొందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్

అక్షరకలం నల్గొండ




గ్రంథాలయాలు చదువుతోపాటు, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. పాఠకులతో పాటు, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో పుస్తకాలు, తాగునీరు, టాయిలెట్లు, ఇతర ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వై ఫై సౌకర్యం ఉందా అని అడిగారు. ఈ సందర్భంగా పాఠకులు స్పందిస్తూ గ్రంథాలయంలో తమకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు లేవని తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కొర్వి ఓంకారం, సర్పంచ్ శివాని సురేష్..

**--- యువత భవిష్యత్తు, సామాజిక రుగ్మతలపై ప్రత్యేక చర్చ!**

అక్షరకలం, చండూరు

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ని జిల్లా కార్యాలయంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొర్వి ఓంకారం, ఉడతలపల్లి గ్రామ సర్పంచ్ కావాలి శివాని సురేష్ లు మంగళవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజంలో యువత పెడదోవ పట్టడానికి దారితీస్తున్న పరిస్థితులు, దానికి కారణమవుతున్న శక్తులు, ముఖ్యంగా డ్రగ్స్, కల్తీ పదార్థాలు మరియు ఆన్లైన్ బెట్టింగుల మహమ్మారి యువత భవిష్యత్తును ఎంతలా నిర్వీర్యం చేస్తున్నాయనే అంశాలపై వారు ఎస్పీతో సుదీర్ఘంగా చర్చించారు. యువతను జాగృతం చేయడమే లక్ష్యంగా త్వరలోనే తాము ప్రారంభించబోయే



నూతన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈ సామాజిక రుగ్మతలపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు వివరించగా, ఈ వినూత్న ప్రయత్నాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# వర్షాభావ పరిస్థితులకు తగ్గట్టే పంటలు ఎంచుకోవాలి - కలెక్టర్ చంద్రశేఖర్

**కనగల్‌లో విత్తనమేళా ప్రారంభం**

**ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని రైతులకు సూచన**





ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన విత్తనమేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విత్తన మేళాకు హాజరైన రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, అంతేకాక రానున్న సీజన్లో నీరు తగ్గే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నీరు తక్కువ అవసరమయ్యే పంటలను సాగు చేయాలని, అలాగే మెరుగైన విత్తనాలు, మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే సరైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో ఎలాంటి పంటలు వేసుకోవాలో, ఎలాంటి విత్తనాలు వాడాలో రైతు వేదికలలో వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలను తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 140 రైతు వేదికలలో విత్తనమేల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వరి పండించే రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు ఆలోచించాలని, అలాగే వరిలో సన్న రకాల పండించాలన్నారు. ముఖ్యంగా వర్షం తక్కువగా ఉన్న సమయంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కనగల్ మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ పద్మ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పైలాన్ తో పాటు, పరిసరాలు, రైలింగ్ ,సుందరీకరణ పనులపై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.

# 7 రకాల సన్న వరి వంగడాల సాగుకే బోనస్

**-- విత్తన మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

అక్షరకలం,?చండూరు

చండూరు మండలం కస్తాల గ్రామ రైతు వేదిక నందు మంగళవారం రోజున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు విత్తన మేళా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణీత 7 రకాల వరి సన్న రకాలైన బిపిటి -5204, ఆర్ఎన్ఆర్ -15048, హెచ్ఎంటి సోనా , జైశ్రీరామ్ , కే ఎన్ ఎం -1638, డబ్ల్యూ జి ఎల్ -44, మరియు కె ఎన్ ఎం -7715 వంగడాలను సాగు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే ప్రత్యేక బోనస్ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే రైతులకు ఎరువుల



కొరత లేకుండా, పారదర్శక సేవలు అందించేందుకు వీలుగా రూపొందించిన 'యూరియా బుకింగ్ యాప్' పనితీరు, దాని ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా మంత్రులు రైతులకు వివరించారు. కస్తాల రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో చండూరు మండల వ్యవసాయ అధికారి, స్థానిక గ్రామ సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు మండల పరిధిలోని గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భక్తులకు తప్పని తంటాలు

**విస్తాకాంప్లెక్స్ చాకలిబజార్ వీధిలోని పారిశుధ్యం అస్తవ్యస్తం.**

అక్షర కలం / భద్రాచలం

నిరంతరం భక్తుల తాకిడితో రద్దీగా ఉండే విస్తా కాంప్లెక్స్ పక్కన ఉన్న చాకలిబజార్"పారిశుధ్యానికిఆమడ దూరం" గా ఉంది అని స్థానికులతో పాటుభక్తులుఆవేదనవ్యక్తంచేస్తూన్నారు. దక్షిణ అయోధ్య భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిదర్శనానికి మరియు గోదావరిస్నానాలకి వెళ్లడానికి కీలక మార్గం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆ మార్గం గుండా సంచరిస్తూ ఉంటారు. ఆ లైన్ లో ఉన్న కొన్ని లాడ్జి ల వ్యర్థాలను కాలువలోకి మళ్లించడంతో ఆమార్గంగుండావెళ్లాలంటేదుర్వాసనవెదజల్లుతుందనిభక్తులుతెలుపుతున్నారు. అంతేకాకుండాఆవీధిఅంతాపారిశుధ్యానికిఆమడదూరంలోదర్శనమిస్తుందిసిరోడ్డుసైతంశిథిలావస్థంగాతయారయింది. కావునగ్రామపంచాయతీవారుఇప్పటికైనా ఈమార్గాన్ని"స్వచ్ఛ"మార్గంగాతీర్చిదిద్దాలని. కాలువతోపాటు సైడు కాలువ కూడా మరమ్మత్తులు జరిపించాలని భక్తులు మరియు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కోట్లాది యువత భవిష్యత్తుతో “మోదీ సర్కార్” ఆటలు

### నల్గొండ డీసీసీ అధ్యక్షులు కైలాష్ నేత ఆగ్రహం
### రాహుల్ గాంధీ ‘ఛాత్రోం కీ గూంజ్’ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు
### నీట్ వైఫల్యానికి బాధ్యత వహించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

దేశంలోని కోట్లాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజస్థాన్‌లోని కోటాలో ప్రారంభించిన ‘ఛాత్రోం కీ గూంజ్’ (విద్యార్థి యువత గొంతుక) మహా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ప్రకటించారు. పార్టీలకు అతీతంగా రాహుల్ గాంధీ ఆలోచనలకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**-25 లక్షల కుటుంబాల్లో చీకటి...**

నీట్ పరీక్షల రద్దు, పేపర్ లీకేజీల వ్యవహారం ముమ్మాటికీ నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యమేనని డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత ధ్వజమెత్తారు. పరీక్షల రద్దు వల్ల దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల కుటుంబాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టమైన



ప్రకటన చేయాలని, దేశ ప్రజలకు ప్రధాని మోదీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**మంత్రి రాజీనామా చేయాలి...**

అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.?2014 నుండి 148 సార్లు పేపర్ లీకులు జరిగాయని ఆరోపించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటే, మోదీ పాలనలో నిరంతరం పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దులతో వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుండి నేటి వరకు దేశంలో రికార్డు స్థాయిలో 148 సార్లు వివిధ పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. ‘ఎన్టీఏ’ కోసం ప్రశ్నపత్రాన్ని రూపొందించిన డాక్టరే స్వయంగా పేపర్లు అమ్ముకుంటుంటే, మోదీ నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉందా? అని ప్రశ్నించారు. 2024లోనే కాకుండా, 2025లోనూ నీట్ పేపర్ లీక్ అయిందనే ఆరోపణలు రావడం కేంద్ర ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**గత కుంభకోణాల చిట్టా ఇదే..**

మధ్యప్రదేశ్ వ్యాపమ్ స్కామ్ (2015-2022). వైద్య, పోలీస్, ఉపాధ్యాయ నియామకాలతో సహా 13 పరీక్షల్లో భారీ అక్రమాలు జరిగాయి. పేపర్ లీక్ వల్ల 16 లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తు నాశనమైంది.రైల్వే ఎన్ టి పి సి, గ్రూప్-డి పరీక్షల లీకేజీతో కోటి మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు.

**‘నీట్’ రద్దు.. మరో ‘నోట్ల రద్దు’ లాంటిదే...**

ముందస్తు ప్రణాళిక లేకుండా మోదీ తీసుకున్న నిర్ణయాల వల్లే నేడు విద్యా వ్యవస్థ కుప్పకూలిందని విమర్శించారు. నీట్ రద్దు నిర్ణయం కూడా నాటి నోట్ల రద్దు లాంటిదేనని ఎద్దేవా చేశారు. ఒకవైపు లక్షలాది ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీలకు అమ్ముతూ, మరోవైపు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు.

**-బడ్జెట్ కంటే కుటుంబాల ఖర్చే ఎక్కువ..**

దేశంలో విద్య, ఆరోగ్యం, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి కేటాయించే బడ్జెట్ కంటే, విద్యార్థుల కుటుంబాలు కోచింగ్ కోసం పెట్టే ఖర్చే ఎక్కువగా ఉంది. (జెన్-జెడ్) యువత కోసం నీట్, జేఈఈ, ఎస్ఎస్‌సీ, యూపీఎస్సీ, ఆర్ఆర్‌బీ పరీక్షల ప్రిపరేషన్ కోసం కుటుంబాలు రూ. 3.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తుంటే, కేంద్ర విద్యా బడ్జెట్ మాత్రం కేవలం రూ. 1.4 లక్షల కోట్లు మాత్రమే ఉండటం సిగ్గుచేటన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఏళ్ల రవీందర్ రెడ్డి, పగిళ్ల రాజు, చర్లపెల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, బట్టు జంగయ్య, ఎండి. అజీజ్, చింత ధనుంజయ్, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండి. అమన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశలో ధాన్యం కొనుగోలు.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్/ కొల్చారం జూన్23(అక్షర కలం):-**



జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముగింపు దశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలు ఇప్పటివరకు 95, 313 మంది రైతుల నుండి 4,21,083,240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,90,221 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలో 928.85 కోట్ల రూపాయలు చెల్లింపు చేశామన్నారు. ఇప్పటివరకు 531 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 23:**



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారం అందిస్తారని, సంబంధిత ఓటరు నింపిన ఫారాలను తిరిగి బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా బూత్ స్థాయి ఏజెంట్లు సహాయ సహకారాలు అందించాలని, తహశీల్దార్లు, సూపర్వైజర్లు, జిల్లా యంత్రాంగం సమగ్ర సవరణ ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ బూత్ స్థాయి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ ఆఫీస్‌లో బీఎల్‌ఓ ల సమావేశం



**అక్షరకలం బిబినగర్**

బీబీనగర్ మండల ఎంపీడీఓ ఆఫీస్‌లో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన ఎస్ఐఆర్ (సర్ ) సంబంధిత బీఎల్ఓ సమావేశం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ సత్తి రెడ్డి, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉప్పలంచి శ్రీకాంత్, అలాగే అంబపు బాలరాజ్, సేపుల మహేష్, సదానందం గౌడ్, రాజు, దండం హనుమంత్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులతో కార్యశాల

### -బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపాయ్య గౌడ్

**వనపర్తి జూన్ 23 ప్రతినిధి అక్షర కలం వై రమేష్**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో భారీ చైతన్య సదస్సు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఆధారిత వ్యవసాయం వల్ల భూమి సారం క్షీణిస్తోందని, రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కార్యశాలలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ సేంద్రియ ఎరువుల



వినియోగం, నేల సారవంతత పెంపు, పంటల దిగుబడి మెరుగుదల వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు శాస్త్రీయంగా సమాధానాలు ఇస్తూ విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భుజల అనుజ్ఞారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు సాబి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి కేతూరి బుడ్డన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి బీజేపీ సీనియర్ నాయకురాలు సుమిత్రమ్మ,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ ,26వ వార్డు బీజేపీ కౌన్సిలర్ విజయ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కవిత,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్, రామ్ రెడ్డి, ప్రవీణ్, తిరుపతి నాయక్ తదితరులు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కనబరిచారు.
వ్యవసాయ రంగంలో సుస్థిర అభివృద్ధికి ప్రకృతి వ్యవసాయం కీలకమని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు, వ్యవసాయ నిపుణులు, రైతు సోదరులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసే విలేకరుల పై దాడుల....

### - విలేఖరిపై దాడి నిరసనగా తాసిల్దార్ కు మెమరాండం...

**మెదక్ /కొల్చారం జూన్ 23(అక్షర కలం):-**



మెదక్ జిల్లా నార్సింగ్ మన తెలంగాణ విలేకరి రాఘవేంద్ర పై దాడిని నిరసిస్తూ మండల కేంద్రమైన కొల్చారంలో టిడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విలేకరిపై దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి గారికి మెమొరండం సమర్పించారు. వాస్తవాలు రాస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, వనమాల అనిల్ కుమార్, శేఖర్, భూపాల్, యాదగిరి, వంశి, శ్రీశైలం, వనమాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలకు పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

జిల్లాలోని వసతి గృహాలు, పాఠశాలలు,రేషన్ దుకాణాలకు నాణ్యమైన బియ్యం సరఫరాపౌర సరఫరాల శాఖ జనరల్ మేనేజర్ భాస్కర్ రావు ఆహార భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ ఈ. భాస్కర్ రావు అన్నారు.మంగళవారం గద్వాల్ లోని కేజీబీవీ గద్వాల గోనుపాడు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గద్వాల,తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ గద్వాల, కుంటవీధి (గద్వాల) రేషన్ దుకాణం మరియు ఎర్రవల్లి మండలంలో తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బీచుపల్లి, కొండేరు రేషన్ దుకాణంను ఆయనఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ ఈ. భాస్కర్ రావు మాట్లాడుతూ, జిల్లాలోని వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన బియ్యం వినియోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. బియ్యాన్ని తేమ లేకుండా గాలి, వెలుతురు ప్రసరణ ఉండే ప్రదేశాల్లో నిల్వ చేయాలన్నారు.వంటశాలలు, నిల్వ గదుల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. రేషన్ దుకాణాల్లోనూ నాణ్యమైన బియ్యంను పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అంతక ముందు కేజీబీవీ గద్వాల్లో వంటశాల,ఆహార నిల్వ గదులను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచిపై ఆరా తీశారు.ఈ తనిఖీలలో సాంకేతిక సహాయకులు రెహమాన్,జిల్లా మేనేజర్ విమల,డిప్యూటీ తహసీల్దార్ వాజేష్ పాల్గొన్నారు.



## మాతృక భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు --డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్(వర్ధంతి)

**వనపర్తి జూన్ 23 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు అధ్యక్షతన బిజెపి మాతృక భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్(వర్ధంతి) సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ మంగళ వారం బిజెపి దేశంలో 70% ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదంటే ఆ రోజుల్లో భారతీయ జనసంఘ్ ను ప్రారంభించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ మహనీయుల ఫలితమేనని జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 మీద అవిశ్రాంత పోరాటం చేసిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏక్ దేశ్ మే దో దో విధాన్ దో నిదాన్ అవుర్ దో ప్రధాన్( ఒక దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధాన మంత్రులు) నహి చలేగా అంటూ వీసా పర్మిట్ లేకుండా కాశ్మీర్లో అడుగుపెట్టే అవకాశం ఎత్తివేయాలనే పోరాటంలో భాగంగా కాశ్మీర్లో అడుగు పెడితే నాటి ప్రధాని నెహ్రూ అక్రమంగా అరెస్టు చేసి జైలులోనే విషం ఇచ్చి వారిని చంపి వేశారు. వారికి నివాళిగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఆర్టికల్ 370 రద్దు చేస్తూ దేశంలో జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి ఎత్తివేసి భారత రాజ్యాంగాన్ని జమ్మూ కాశ్మీర్లో అమలు చేస్తూ 70 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీలకు అందని రిజర్వేషన్ ఫలాలు అందించాడని అదేవిధంగా పశ్చిమ బెంగాల్ ను తూర్పు పాకిస్తాన్ పేరిట పాకిస్తాన్లో కలిపే కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి కానుకగా గత నెలలో జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో అద్భుత మెజారిటీతో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయం నెరవేరిందని ఆ మహనీయుల వర్ధంతి జయంతులు నిర్వహించుకుంటూ వారు చూపిన అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ లో వనపర్తి లో కూడా పటిష్టం చేసే విధంగా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకట్రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కేతురి బుడ్డన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల బాబురావు కోశాధికారి బండారు కుమారస్వామి సీనియర్ నాయకులు ఆగపోగు కుమార్ గుంటి శివ బోయల రామ్మోహన్ దాసరాజు ప్రవీణ్ సూర్యవంశం శీను వెంకటేష్ నాయుడు కౌన్సిలర్ విజయసాగర్ వీడియో కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ అధికార ప్రతినిధి నక్క మహేష్ మోర్చాల జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ గంధం ప్రవీణ్ నాయకులు కంటెస్టెడ్ కౌన్సిలర్లు భాష పోగు నరసింహ గోపీనాథ్ ఆచార్య ఏర్పుల సత్యం తిరుపతి యాదవ్ పట్టణ నాయకులు మాధవ రెడ్డి చాణిక్య గంధం కుమారస్వామి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# క్రైమ్ నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి. జానకి







**మహబూబ్ నగర్ , జూన్ 23. అక్షర కలం :**

మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్లు, అనుమానితుల జాబితా, బైండోవర్ కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, నేర నియంత్రణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి చెప్పారు.స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని సూచించారు.అనంతరం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎస్పీ, వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఎన్‌హెచ్--44 ఉండటంతో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, రాజాపూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌తో పాటు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో నాసిరకం కూరగాయలు


**విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం.. అధికారుల ఆగ్రహం**

**ఉపాధ్యాయులకు తీవ్ర హెచ్చరిక.. మరోసారి పునరావృతమైతే కఠిన చర్యలు**



**గండీడ్. జూన్ 23.అక్షర కలం :**

గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి మినీ గురుకుల పాఠశాల, గండీడ్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆందోళనకర పరిస్థితులు వెలుగుచూశాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు ఫుడ్ సెక్షన్‌లో నిల్వ ఉంచిన కూరగాయలు నాసిరకంగా, నాణ్యత లేకుండా ఉండటాన్ని గుర్తించిన అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడైపోయే స్థితిలో ఉన్న కూరగాయలను విద్యార్థులకు వండి పెడుతున్నట్లు గుర్తించి సంబంధిత ఉపాధ్యాయులు, వంట సిబ్బందిని నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సహించబోమని హెచ్చరించిన అధికారులు, ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆహార పదార్థాల కొనుగోలు నుంచి నిల్వ, వంట ప్రక్రియ వరకు ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. తాజా, నాణ్యమైన కూరగాయలు, కిరాణా సరుకులతోనే భోజనం సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. వంటశాలలు,



నిల్వ గదులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోజువారీగా కూరగాయల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందిపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, వంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి బిఎల్వోలు

**ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారంలు అందజేయాలి,**

**-బి.ఎల్.ఓ లు తన గుర్తింపు కార్డును వెంట తీసుకొని వెళ్ళాలి,**

**ఒకే ఓటరుకు ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉంటే కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జూన్ 23 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,**

జూన్ 25 నుండి ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందించే ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహసీల్దార్లు, బి.ఎల్.ఓ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియ జూన్ 25 నుంచి బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసే ప్రక్రియ ప్రారంభించాలని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.





ఒకవేళ ఏదైనా ఇంటికి తాళం ఉంటే బి.ఎల్. ఒ లు మరో రోజు వెళ్ళాలని, మళ్ళీ తాళం వేసి ఉంటే మూడోసారి సైతం వెళ్ళి ఫారాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు బి.ఎల్. ఒ లు మాత్రమే పంపిణీ చేయాలని, ఎట్టిపరిస్థితుల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా పంపిణీ చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఎవరైనా ఇలా చేసినట్లు తమ దృష్టికీ వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్యుమరేషన్ ఫారం ల పంపిణీ ప్రక్రియ జులై 1 నాటికి పూర్తి చేసి పూరించిన ఫారాలను జాగ్రత్తగా పరిశీలించి తిరిగి తీసుకొని బి.ఎల్.ఒ యాప్ లో అప్లోడ్ చేసే ప్రక్రియ మొదలుపెట్టాల్సి ఉంటుందన్నారు. ఓటరు తన పేరులో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే చేసుకోవచ్చని సూచించారు. మ్యాపింగ్ అయిన ఫారాలు, మ్యాపింగ్ కానీ ఫారాలు విడివిడిగా పెట్టుకోవాలని తెలిపారు. ప్రతి బి.ఎల్. ఒ సూపర్వైజరు కనీసం 10 శాతం సూపర్ చెక్ చేయాల్సి ఉంటుందని, ఒక కుటుంబంలో ఉన్న ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే విధంగా రేషనలైజేషన్ చేయాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు బుధవారం అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ జరుగునంత కాలం బి.ఎల్. ఒ లకు, సూపర్వైజర్లకు ఎట్టిపరిస్థితుల్లో గైర్హాజరు కానీ సెలవులు మంజూరు. చేయబడవని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, డి.ఆర్. ఓ సూర్య ప్రకాష్,ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్లు, బి.ఎల్. ఒ లు వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నారు.

# విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ గర్జన

**మహబూబ్‌నగర్‌లో 'ఛాత్రోం కీ గూంజ్'**

**సెమినార్‌కు 2,500 మంది విద్యార్థుల హాజరు**

**మహబూబ్‌నగర్, జూన్ 23. అక్షర కలం :**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు విద్యార్థుల సమస్యలపై దేశవ్యాప్తంగా చేపట్టిన 'ఛాత్రోం కీ గూంజ్ -- విద్యార్థుల గర్జన' కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎ. సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన మంగళవారం జేజేఆర్ గార్డెన్స్‌లో భారీ సెమినార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి సుమారు 2,500 మంది విద్యార్థులు, ఎన్‌ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేపర్ లీకులు, పరీక్షల అక్రమాలు, నిరుద్యోగం, ఉద్యోగ నియామకాలలో జాప్యం, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న అసమానతలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని





ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కోటాలో ప్రారంభించిన ఉద్యమ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "లీక్ అవుతున్నది కేవలం ప్రశ్నాపత్రం కాదు.. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆశలు, తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదన, విద్యార్థుల భవిష్యత్తు" అని పేర్కొన్నారు. పేపర్ లీకులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, అసలు దోషులను శిక్షించకుండా విద్యార్థులపైనే ఆంక్షలు విధించడం దురదృష్టకరమని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కూడా కేంద్రం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, జిల్లా వ్యాప్తంగా ప్రతి కళాశాల, మండలం, గ్రామంలో యువత సమస్యలపై ఉద్యమాలు కొనసాగిస్తామని సంజీవ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదులా కోత్వాల్, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, డీసీసీ సభ్యులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, రమేష్ శెట్టి, కార్పొరేటర్లు ఎంపీ ప్రవీణ్ కుమార్, ఉమర్ కోత్వాల్, అవేజ్, కాంగ్రెస్ నాయకులు మక్సూద్, జడ్చర్ల కిరణ్, వినయ్ కుమార్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు నరేష్, అమాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక అధికారిణి**

**డా. క్రిస్టినా జడ్ చోంగ్తు సమీక్ష**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను సమగ్రంగా విశ్లేషించి వాటి పరిష్కారానికి జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని జిల్లాకు ప్రత్యేక అధికారిణిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ చోంగ్తు అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలు, పురోగతిపై ప్రత్యేక అధికారిణి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డా. క్రిస్టినా జడ్ చోంగ్తు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా అమలు చేసి విజయవంతం చేసినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు, ప్రజల నుంచి వచ్చిన స్పందన తదితర అంశాలపై శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతుల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టవచ్చో సమగ్రంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అమలు సందర్భంగా చేపట్టిన వినూత్న కార్యక్రమాలు (ఇన్నోవేషన్లు) మంచి ఫలితాలు సాధించి ఉంటే వాటిని జిల్లాలో నిరంతరంగా కొనసాగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రత్యేకించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల చేరువను మెరుగుపరిచిన చర్యలు, ప్రజల నుంచి విశేష ఆదరణ పొందిన కార్యక్రమాలను గుర్తించి భవిష్యత్తులో మరింత విస్తృతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో పనిచేసిన అధికారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించి మరింత మెరుగైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల సందర్భంగా వివిధ శాఖలకు ప్రజలు చేసిన విజ్ఞప్తులను అధ్యయనం చేసి, వాటిని శాఖల స్థాయిలోనే పరిష్కరించగలమా, ఇతర శాఖల సమన్వయం అవసరమా లేదా ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక చర్యలు అవసరమా అనే అంశాలపై దృష్టి సారించి జిల్లా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను మూడు విభాగాలుగా వర్గీకరించామని తెలిపారు. శాఖల అధికారులు గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పరిష్కరించగల అంశాలపై వెంటనే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడం, మెరుగైన సౌకర్యాలు అందించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955